జడ్పీటీసీ తన్వీరాజు దంపతులను సన్మానిస్తున్న ఎంఈవో రాంరెడ్డి, ఉపాధ్యాయులు

పదవి లేకున్నా.. ప్రజాసేవ చేస్తా

శంషాబాద్ రూరల్, జూలై 5: పదవి ఉన్నా.. లేకున్నా.. ప్రజాసేవ చేయడానికి ఎప్పుడు సిద్ధమేనని శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్వీరాజు తెలిపారు. శుక్రవారం శంషాబాద్ ఎంఈవో రాంరెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయులు జడ్పీటీసీ పదవి కాలం ముగియడంతో నీరటి తన్వీరాజు దంపతులను సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదవి ఉన్నా.. లేకున్నా.. ప్రజాసేవ చేయడానికి ఎప్పుడు సిద్ధమేనని వివరించారు. ఐదేండ్ల క్రితం శంషాబాద్ మండల ప్రజల ఆశీర్వాదంతో జడ్పీటీసీగా గెలుపొందిన నాటి నుంచి నేటి వరకు శంషాబాద్ మండలానికి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సహకారంలో అవసరమైన నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని తెలి పారు. మండలంలోని 27 గ్రామ పంచాయ తీలలో అంగన్‌వాడీ భవనాలు, డ్వాక్రా భవనాలు, కమ్యూనిటీహాల్స్, సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో పాటు సంక్షేమ పథకాలు అర్హులందరికీ వచ్చే విధంగా కృషి చేసిన్నట్లు చెప్పారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యం కాబట్టి విద్యకు అధిక ప్రధాన్యత ఇస్తున్న గత ప్రభుత్వంలో మనూరు మన బడి పథకం ద్వారా భారీగా నిధులు తీసుకు వచ్చి పాఠశాల భవనాలను నిర్మాణం చేశా మని వివరించారు. జడ్పీటీసీని సన్మానిం చిన వారిలో ఉపాధ్యాయులు వెంకటరమ ణగౌడ్, బాల్‌రెడ్డి, ఇమ్మానియల్, సురేశ్, మల్లేశ్‌తో పాటు పలువురు ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మణికొండ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కస్తూరి నరేందర్

మణికొండ, జూలై 5: కోట్లాది రూపా యలు వెచ్చించి నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేం దర్ తెలిపారు. మణికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావే శంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి ఆమోదింపజేశారు. వివిధ పనుల నిర్మాణం కోసం రూ.48.5లక్షలు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.26 లక్షలు, ఎల్బీ కల్ పనులకు రూ.32లక్షలు, 13వ వార్డులో పోచమ్మ దేవాలయం కంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.25లక్షలు, యూజీడీ పైపులైన్ పనుల కోసం రూ.1.04లక్షలు, క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి కోసం రూ.1.30ల క్షలు, పార్క్ అభివృద్ధి కోసం రూ.1.22లక్షలు ప్రతిపాదించి ఆమోదింపజేశారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరు గైన వసతులను కల్పించేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తున్నామన్నారు. కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులను నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కు మార్, డీఈ దివ్యజ్యోతి, మేనేజర్ రమేశ్, ఏఈ సంజయ్‌కుమార్, టీపీవో సంతోష్‌సింగ్, అకౌంటెంట్ విరస్వామి, ఇతర శాఖల అధికా రులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో మాట్లాడుతున్న బాల్‌రాజ్

కార్మికుల హక్కులను విచ్ఛినం చేస్తున్న కేంద్రం

హిమాయత్‌నగర్, జూలై 5: కార్మికుల హక్కులు, జీవనోపాధిని కేంద్ర ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలల్‌రాజ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ నిర్మాణ వర్కర్స్ యూనియన్ నగర 3వ మహాసభలు శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు తగిన కూలీ, సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ కల్పించి, సురక్షితమైన పని వాతావరణంను మెరుగుపర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫల మైందన్నారు. నిర్మాణ రంగంలో కార్మికుల సంక్షేమం కోసం సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా, నగర కార్యదర్శి కమతం యాదగిరి, నాయ కులు రత్నాకర్‌రావు, పల్లా దేవేందర్‌రెడ్డి, మారగోని ప్రవీణ్‌కుమార్, బి.కిషన్, నాగ రాజ్, కాశయ్య, గణేశ్, నరసింహ, హమీద్, శిరీష, కవిత పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: మేయర్

బండ్లగూడ, జూలై 5: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ లతాప్రేమ్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరెమైసమ్మ దేవాలయం నుంచి సీజనల్ వ్యాధుల అవగాహన ర్యాలీని ప్రారంభించారు. కమిషనర్ శరత్‌చంద్ర, కార్పొరేటర్ సాగర్‌గౌడ్, డీఈఈ యాదయ్య, మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, శానిటేషన్ మేనేజర్ నరేశ్, మేఘ్మా అధికారిని శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

దొడ్డే నర్సింహులు (ఫైల్)

వ్యక్తి అదృశ్యం

శంషాబాద్ రూరల్, జూలై 5: వ్యక్తి అదృశ్యమైన ఘటన శుక్ర వారం శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తొండుపల్లి గ్రామానికి చెందిన దొడ్డే నర్సింహులు(70) రైతు. అయితే కుటుంబ కలహా లతో గురువారం సాయంత్రం ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

అధికారలను ఆదేశించిన జడ్సీ ఉపేందర్ రెడ్డి

రహ్మత్‌నగర్‌లో రోడ్డు విస్తరణ మ్యాప్‌ను కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి పరిశీలిస్తున్న జడ్సీ ఉపేందర్ రెడ్డి

జూబ్లీహిల్స్, జూలై 5: యూసుఫ్‌గూడ సర్కిల్‌లో చెక్‌పోస్ట్ నుంచి రహ్మత్‌నగర్ మీదుగా బోరబండ వెళ్లే రోడ్డు విస్తర ణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం తొలిసారిగా శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా అధి కారులకు ఆదేశించారు. రోడ్డు విస్తరణ కోసం యూసుఫ్‌గూడ పోలీస్ బెటాలియన్ మెయిన్ గేట్ నుంచి తాహెర్ విల్లా రోడ్డు వరకు శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేసేం దుకు అనుమతి ఇవ్వాలని పోలీస్ బెటాలియన్ కమాండెం ట్‌కు లేఖ రాయాల్సిందిగా టౌన్ ప్లానింగ్ అధికారులను సూచించారు. రహ్మత్‌నగర్‌లో జంక్షన్ అభివృద్ధి చేసేందుకు ప్రభావిత ప్రాంతాల్లో గృహ, దుకాణాల నిర్వాహకులను సంప్రదించి భూ సేకరణకు సంబంధిత వ్యాపారులకు, ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి డివిజ న్‌లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జంక్షన్ అభివృద్ధి అంశంతో పాటు హెచ్ఎఫ్ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న ఫంక్షన్ హాల్ పనులకు అవసరమైన నిధులు మంజూరుచే యాలని కోరారు. ఈ మేరకు జంక్షన్ అభివృద్ధికి, ఫంక్షన్ హాల్ పనులు పూర్తిచేసేందుకు అవసరమైన నిధులు మంజూ రుచేస్తానని.. ఆయా పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయా లని అధికారులను పురమాయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, రోడ్డు వైడెనింగ్ డీసీపీ గణపతి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ మంజు భార్గవి, ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ రాజ్ కుమార్, యూబీడీ డీడీ అనిల్ కుమార్, మేనేజర్ యూసుఫ్‌పాషా, యూసీడీ డీపీఓ వెంకటకిషన్‌రావు, ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ ఈఈ మల్లికార్జున్, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, డిప్యూటీ ఈఈలు శ్రీరాములు, రామచంద్రరాజు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

జూబ్లీహిల్స్: స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ బాధ్యత తీసుకోవాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం బోరబండలో జీవీపీ ఎలిమినేషన్‌లో భాగంగా తొలగించిన పాయింట్‌లను పరిశీలించారు. బహిరం గంగా చెత్త వేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని.. జరిమా నాలు విధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, యూసీడీ డీపీఓ వెంకటకిషన్‌రావు, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాలని వినతి

మణికొండ, జూలై 5: హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను శుక్రవారం ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కౌన్సిల్ అధ్య క్షుడు సీతారాం ధూళిపాళ, ఉపాధ్యక్షుడు అండె లక్ష్మణ్‌రావు, ముఖ్య కార్యదర్శి షేక్ ఆరీఫ్ మహ్మద్, కార్యదర్శి ఉపేంద్రనాథ్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ కమిషనర్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పార్కు స్థలాలు, ఖాళీ స్థలాలు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయని.. అనుమతులు లేకుండా లేఅవుట్‌లోని రహదారుల రెండు వైపులా ప్లాట్ యజమానులతో ఒప్పందం కుదుర్చు కొని ప్లాట్ల మధ్యన ఉన్న రహదారులను కబ్జా చేసి కట్టడాలు కొనసాగిస్తున్నారన్నారు. ఫేక్ టీడీఆర్‌లు జత చేసి కొంత మంది, జత చేయకుండా కొంత మంది 5-6 అంతస్తులు నిర్మిస్తున్నారన్నారు. హెచ్ఎండీఏ అనుమతి పొంది, సరైన ఆక్యూపెన్సీ సర్టిఫికెట్ జత చేసి విద్యుత్ కోసం, వాన నీటి విడుదలకై, మురుగు నీటి డ్రైనేజీ తదితర మౌలిక సదు పాయాలు కల్పించే వ్యవస్థ కోసం ముందుకు సాగాలి.. కానీ ఇక్కడా హెచ్ఎండీఏ మంజూరు చేసిన ఎల్ఆర్ఎస్ పుణ్యమాని కట్టడం పూర్తి కాకుండా ఆక్యూపేషన్ సర్టిఫి కెట్ లేకుండా డ్రైనేజీ, నీటి పారుదలకు, విద్యుత్ కనెక్షన్‌లు తీసుకుంటున్నారని, అధి కారులు నిమ్మకు నీరెత్తినట్లు చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అన్ని అనుమ తులు వాటంతట అవే మంజూరు కావడం ఆనవాయితీగా మారిందనడానికి నిదర్శ నంగా అంబియన్స్ కోర్టు అపార్ట్‌మెంట్‌లోని దాదాపు 850 రెసిడెన్షియల్ ప్లాట్‌లు హైదరా బాద్ పరిధిలో కట్టడమే కాకుండా మురుగు నీటి పారుదల మణికొండ పరిధిలోని పందె వాగులో కలవడానికి చేస్తున్న ప్రయత్నమే పెద్ద నిదర్శనమన్నారు. ఈ విషయాన్ని వివ రంగా తెలుసుకోని అన్ని రుజువులు జత పరచి తనను మళ్లి కలవాలని హెచ్ఎండీఏ కమిషనర్ చెప్పారని.. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చార న్నారు.

కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్, జూలై 5: రాష్ట్రంలోని కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్ర వారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కళాకారులకు ఉపాధిలేకపోవడం, ఔత్సాహిక కళాకారులకు ప్రోత్సాహం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జానపద, యక్షగాన, బుర్రకథ, కోలాటం చెక్కభజన, ఉగ్గు కళాకారులకు అండగా నిలిచి కళా రంగ సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. అర్హులైన కళాకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు పెన్షన్, సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు మాసంలో సదస్సు నిర్వహిస్తామని వివరించారు. ఈ సమావే శంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయ కులు లక్ష్మినారాయణ, ఉప్పలయ్య, కొండల రావు, ఆరెల్లి రవి పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రత్యేక బృందాల పర్యటన..

జూబ్లీహిల్స్, జూలై 5: విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అధికారుల బృందం ఆయా అంశాలపై ఆరా తీస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం ఖైరతాబాద్-2 మండ లంలోని హైమావతినగర్, నజరాజ్‌నగర్ ప్రాథ మిక పాఠశాలల్లో సంబంధిత అధికారులు పర్యటించి పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు డిప్యూటీ ఐఓఎస్ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

రైతు భరోసాపై అభిప్రాయాలు సేకరణ

మణికొండ, జూలై 5: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించి.. మెరుగైన సౌకర్యాలు కల్పించాలని నార్సింగి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తోలుకట్టే కృష్ణ కోరారు. తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డీసీవో ఆదేశానుసారం రైతు బంధు(రైతు భరోసా) పథకంపై రైతుల అభిప్రాయాలు, సూచనలు తెలియజేసేం దుకు ఆయన అధ్యతన ప్రత్యేక మహాజన సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమా వేశంలో రైతుల సూచనలు, అభిప్రాయాలను రాతపూర్వకంగా తీసుకొని తీర్మాణాలు చేశా మన్నారు. ఐదెకరాల వరకు మాత్రమే రైతు భరోసా పథకం అమలు చేయలని ఏకగ్రీ వంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవీ ఆనంద్‌రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఆఫ్ డీసీవో, మాజీ ఏపీసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ డి.శివ రాజ్, డైరెక్టర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, రైతులు భూపాల్‌రెడ్డి, రాములు, టి.గండయ్య, రాజేందర్, ఎన్‌డీ గణేశ్, కొమురయ్య, టి.లక్ష్మయ్య, జి.శంకరయ్య, జి.యాదయ్య, రైతులు తదితరులు పాల్గొ న్నారు.

పోక్సో కేసులో నిందితుడికి పదేండ్ల జైలు

బండ్లగూడ, జూలై 5: బాలికకు మాయ మాటలు చెప్పి, నమ్మించి లైంగికదాడికి పాల్పడిన శంషాబాద్ నివాసి, నిందితుడు జర్పుల శివకు రాజేంద్రనగర్ కోర్టు శుక్ర వారం పదేండ్ల జైలు శిక్ష విధించింది. పోలీ సుల కథనం ప్రకారం.. శంషాబాద్‌కు చెందిన శివ స్థానికంగా ఉన్న ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు రాజీవ్‌గాంధీ పోలీసు స్టేషన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. దర్యాప్తు పూర్తిచేసిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ కూడా దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన రాజేంద్రన గర్ కోర్టు నిందితుడికి పదేండ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి..

హిమాయత్‌నగర్, జూలై 5: దేశంలో హైందవ ధర్మాన్ని ఆచరిస్తున్న కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని హిందూవులకు క్షమాపణ చేప్పాలని తెలం గాణ రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన్ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు భార్గ విరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హిమా యత్ నగర్‌లో మీడియాతో ఆమె మాట్లా డుతూ.. దేశం సుభిక్షంగా ఉందంటే అందుకు కారణం హిందువులేనని, ప్రతి పక్ష హోదాలో ఉన్న రాహుల్‌గాంధీ బాధ్య తారహితంగా మాట్లాడటం సరికాదన్నారు. ముస్లింలు జై పాకిస్తాన్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ జై పాలస్తీనా నినాదం చేసినప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారని రాహుల్‌గాం ధీని సూటిగా ప్రశ్నించారు. హిందువులపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.

7న పాలస్తీనాకు సంఘీభావంగా నిరసన

హిమాయత్‌నగర్, జూలై 5: పాలస్తీనా లోని గాజాపై ఇజ్రాయిల్ చేసే దాడులకు నిర సనగా ఈనెల 7న ఇందిరాపార్క్, ధర్నాచౌ క్‌లో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ అధ్యక్ష వర్గ సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్, రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్య దర్శి కేవీఎల్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఐప్సో రాష్ట్ర కార్యాలయంలో వాల్‌పోస్టర్ ఆవిష్కు రించారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్ఓ నగర ప్రధాన కార్యదర్శులు రామరాజు, జేకే శ్రీనివాస్, నాయకులు రఘుపాల్, రాం నారాయణ, రవి కిశోర్, మాజీద్, సోహెల్, యమున గౌడ్, సుబ్బారావు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలి

టీఎన్‌జీవోస్ కాలనీలో యువకులకు సూచనలు చేస్తున్న మైలార్‌దేవ్‌పల్లి సీఐ పి.నరేందర్

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 5: చెడు అలవా ట్లకు యువత దూరంగా ఉండాలని మైలార్ దేవ్‌పల్లి సీఐ పి.నరేందర్ సూచించారు. శుక్ర వారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధి లోని బాబుల్‌రెడ్డినగర్, టీఎన్‌జీవోస్ కాల నీల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మత్తులో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్, గుట్కాలు, సిగరేట్స్ తదితర వాటి జోలికి వెళ్లవద్దు అన్నారు. మంచి జీవితం కావాలంటే మంచి మార్గా లను ఎంచుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో రోడ్లపై రైడింగ్‌లు చేయడం, మద్యం, గంజాయి సేవిస్తూ పట్టుబడిలే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప రాత్రి 10 గంటల తరువాత ఇండ్ల నుంచి బయటకు రావద్దు అన్నారు. రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నా యని వీటిపై ప్రజలు అవగాహన పెంచుకోవా లన్నారు. ప్రతి ఇంట్లో, దుకాణం, కాలనీ, బస్తీ తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. రానున్న పండుగలను కుల, మతాలకు అతీ తంగా జరుపుకోవాలన్నారు. పోలీసులు ప్రజ లకు ఇబ్బందులు కలుగకుండా ఎప్పటిక ప్పుడు భారీ బందోబస్తు నిర్వహిస్తారన్నారు. ఎక్కడ ఎలాంటి సమాచారం ఉన్నా నేరుగా పోలీసులకు తెలపాలన్నారు. శాంతిభద్రత లను పరిరక్షించేందుకు తమవంతు బాధ్య తగా పని చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

నాసర్ స్కూల్ లేన్‌లో నాలా వద్ద గుట్టగా పడేసిన వ్యర్థాలు

ఖైరతాబాద్, జూలై 5 : గ్రేటర్ హైదరా బాద్ ఇప్పటికే చికున్ గున్యా, డెంగీ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జీహె చ్ఎంసీ నిర్లక్ష్యం.. ఆ వాధ్యులను మరింత విస్తరింపజేసేలా ఉన్నాయి. ఖైరతాబాద్ తుమ్మలబస్తీ నాసర్ స్కూల్ లేన్, విశ్వేశ్వర య్యభవన్ ఎదురుగా ఉన్న నాలా వద్ద గత కొద్ది రోజులుగా వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో వాహనదారుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల రోజుల క్రితం నాలాలో వ్యర్థాలు ఏరుకునేందుకు దిగిన ఓ యువకుడు అందులో కూరుకుపోయి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ కేసు ఇప్పటికే ఖైరతాబాద్ పోలీసు స్టేష న్‌లో నమోదైంది. అయితే హడావుడిగా వ్యర్థాలను నాలా నుంచి బయటకు తీసిన సిబ్బంది వాటిని నాలా పక్కనే నిర్లక్ష్యంగా పడేయడంతో దోమలు, ఈగలకు ఆవా సంగా మారింది. నగరంలో వ్యర్థాలు ఎప్ప టికప్పుడు తొలగించాలన్న కమిషనర్ ఆదే శాలను అధికారులు, సిబ్బంది పాటించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిత్యం వందలాదిగా విద్యార్థులు, స్థాని కులు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తుం టారు. ఈ నేపథ్యంలో వ్యర్థాలను తొలగిం చాలని కోరుతున్నారు.

రేపు కుమ్మర్ల తొలి బోనాలు

- కుమ్మర్లు భారీగా తరలిరావాలి
- రేపాక రాంబాబు, సిలివేరు వెంకటేశ్

అంబర్‌పేట, జూలై 5: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని హైద రాబాద్‌లో బోనాల పండుగ సందడి ప్రారంభం కానుంది. దానిలో భాగంగా ఈ నెల 7న కుమ్మర్ల తొలి బోనాల జాతరను నిర్వహించనున్నట్లు బోనాల జాతర వ్యవస్థాపకులు రేపాక రాంబాబు, సిలివేరు వెంకటేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. హైదరాబాద్ నగరం నడి బొడ్డున్న ఉన్న ట్యాంక్‌బండ్ శ్రీశ్రీశ్రీ కనకాల కట్టమైసమ్మకు ఆనవాయితిగా వస్తున్న 501 బోనాలను అమ్మవారికి నైవే ధ్యంగా సమర్పించనున్నట్లు తెలి పారు. ఆదివారం మధ్యా హ్నం ప్రారంభం కానున్న ఈ కార్యక్ర మానికి హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఉన్న కుమ్మర్లందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బోనాలను బిందెల్లో కాకుండా కుండల్లో చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న అమ్మవారి దేవాల యాల్లో కుమ్మర్లనే పూజారుల్లుగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు.

రామ్ విలాస్ జయంతిని సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది భీమా రావు

ఖైరతాబాద్, జూలై 5: దివంగత కేంద్ర మంత్రి రామ్ విలాస్ జయంతిని సామాజిక న్యాయ దినోత్సవంగా కేంద్రం ప్రకటించాలని హైకోర్టు న్యాయవాది భీమా రావు కోరారు. రామ్‌విలాస్ పాశ్వాన్ 78వ జయంతిని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్రీయ లోక్ జన శక్తి పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సంద ర్భంగా భీమారావు, రిటైర్డ్ జిల్లా జడ్జి నిమ్మ నారాయణతో కలిసి మాట్లాడుతూ.. రామ్ విలాస్ పాశ్వాన్ తొమ్మిది సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా పేదలకు ఎన్నో సేవలందించారన్నారు. రాజ్యాంగం ద్వారా దళిత, బహుజన బడుగు వర్గాలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాం గాన్ని తీసుకువస్తే రామ్ విలాస్ పాశ్వాన్ దళి తుల రక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అన్న నినాదం మొదట చేసింది రామ్ విలాస్ పాశ్వానేనని, ఆయన నినాదాన్ని బీజేపీ కాపీ కొట్టిందన్నారు. మర ణించేంత వరకు పేద వర్గాలకు సేవలందిం చిన రామ్ విలాస్ పాశ్వాన్ జయంతిని కేంద్రం అధికారికంగా నిర్వహించడంతో పాటు సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రక టించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాస్, సామాజిక, రాజకీయ విశ్లేషకులు సీబీ ప్రసాద్, పీపుల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ సీహెచ్ బాలకృష్ణ, సామాజిక వేత్త గుంటి నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE CHEVELLA, R.R.DISTRICT AT : CHEVELLA